విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.14-06-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/407- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దర్శిపేట షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితిని మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**Darsipet Shopping Complex:-**

| Sl. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhanced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | M.Lakshmi Kumari | 10-5-2011 | 550 | 183 | 733 | 73 | 11-5-2011 to 10-5-2014 |

కావున పైన ఉదహరించిన షాపు లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.317, తేది.5-5-2011లో ఈ క్రింద విధముగా తీర్మానించియున్నారు.

"వాయిదా వేయుచూ 12 సంవత్సరముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా తీర్మానించడమైనది".

ఈ సంధర్భములో తెలియజేయునదేమనగా, సదరు షాపు నెం.2 శ్రీమతి యం.లక్ష్మి కుమారి గారికి లీజుకిచ్చి ఇప్పటికి 3 సంవత్సరముల మాత్రమే అయినది. కావున సదరు షాపు నెం.2 లీజు కాలపరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించిచున్న అద్దెను 33 1/3% చొప్పున పెంచుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.390, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలను తనిఖీ చేసిన తదుపరి ప్రస్తుతము అద్దె విలువలను నిర్ణయించుట చేయవలసినదిగా ఆదేశించుచూ G.O.Ms. No.120 M.A. & U.D. Dt.31-3-2011 ప్రకారము మాత్రమే చేయుటకు ఆమోదించియున్నారు".

సదరు తీర్మానము ప్రకారము దర్శిపేట కాంప్లెక్సు చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, సదరు ప్రైవేట్ షాపుల అద్దె విలువలు చ.అ.నకు సరాసరి అద్దె రూ.10.87 పైసలుగా కలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.13.32 పైసలుగా కలదు. కావున, ప్రైవేట్ షాపుల యొక్క అద్దె కన్నా, నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువ హెచ్చుగా వున్నందున, సదరు పై షాపు యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (N3-14768/2000)

2/408- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎన్.టి.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్ మరియు దర్శిపేట షాపింగ్ కాంప్లెక్సు నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**N.T.R.Shopping Complex:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 53 | Mukesh Kumar | 29-6-2011 | 4725 | 1575 | 6300 | 630 | 30-6-2011 to 29-6-2014 |
| 2 | 9 | M.V.Suresh | 3-7-2011 | 4201 | 1400 | 5601 | 560 | 4-7-2011 to 3-7-2014 |
| 3 | 51 | Sd.Mohammad Ali | 31-7-2011 | 4725 | 1575 | 6300 | 630 | 1-8-2011 to 31-7-2014 |
| 4 | 98 | Uppu Srinu | 17-7-2011 | 1537 | 512 | 2049 | 205 | 18-7-2011 to 17-7-2014 |
| 5 | LGF11 | B.Pradeep Kumar | 27-7-2011 | 5600 | 1867 | 7467 | 747 | 28-7-2011 to 27-7-2014 |
| 6 | LGF13 | M.Sivalinga Prasad | 8-6-2011 | 4953 | 1651 | 6604 | 661 | 9-6-2011 to 8-6-2014 |
| 7 | 70 | Budarala Veera Babu | 31-12-2009 | 1513 | 504 | 2017 | 202 | 1-1-2010 to 31-12-2012 |

**Darsipet Shopping Complex:-**

| S. No | Shop No. | Name of the Lessee | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan-ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | Y.Balarama Krishna | 31-7-2011 | 730 | 243 | 973 | 97 | 1-8-2011 to 31-7-2014 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.392, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాదిత అద్దె విలువ సమానమని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు".

సదరు తీర్మానము ప్రకారము యన్.టి.ఆర్. మరియు దర్శిపేట కాంప్లెక్సుల చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, యన్.టి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.24.46 పైసలుగా కలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.31.80 పైసలుగా కలదు. మరియు దర్శిపేట షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల యొక్క అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.10.87 పైసలుగా గలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.17.70 పైసలుగా గలదు.

కావున, ప్రైవేట్ షాపుల యొక్క అద్దె కన్నా, నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువలు హెచ్చుగా వున్నందున, సదరు పై షాపుల యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(N3-4618/96)

3/409- శ్రీ యం.డి. వరప్రసాద్, వాచ్‌మెన్ గారు తన అర్జీ నందు తన భార్య శ్రీమతి యం.విజయలక్ష్మికి "Right Ovarian Cystectomy and Hysterectomy" చికిత్స నిమిత్తము, ప్రశాంత్ హాస్పటల్, విజయవాడ నందు ది.18-10-2010 నుండి ది.26-10-2010 వరకు అయిన వైద్య ఖర్చులు రూ.38,055/-లు చెల్లించవలసినదిగా కోరుచూ ఒరిజినల్ రశీదులు ఆఫీసునకు సమర్పించినారు.

జి.ఓ.యం.యస్ నెం.74, హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (కె1) డిపార్టుమెంటు, ది.15.3.2005 మరియు జి.ఓ.యం.యస్. నెం.180 HM & FW (K1) డిపార్టుమెంటు, ది.11.05.2006, జి.ఓ.యం.యస్. నెం.105 HM & FW (K1) డిపార్టుమెంటు, ది.09.04.2007 మరియు జి.ఓ.యం.యస్. నెం.397 HM & FW (K1) డిపార్టుమెంటు, ది.14.11.2008 ననుసరించి సదరు బిల్లులను ది డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి స్క్రూటినీ నిమిత్తము పంపగా తమ లేఖ ఎల్.డిస్.నెం.55688(1) M.A.C./2010, తేది:16-03-2011 నందు రూ.29,395/-లు చెల్లించవచ్చునని తెలిపినారు. కావున శ్రీ యం.డి.వర ప్రసాద్, వాచ్‌మెన్‌కు సదరు వైద్య ఖర్చులు నిమిత్తము వ్యయము చేసిన మొత్తములో రూ. 29,395/-లు (అక్షరాల ఇరవై తొమ్మిది వేల మూడు వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు ప్రతిపాదన చదవడమైనది.
(ఆర్.సి. సి2-159323 / 2010)

4//410- శ్రీ టి.రవీంద్ర, వైర్‌మెన్ ది.2-9-2010 న గల అర్జీ నందు తనకు Temporal contusions with diffuse cerebral injury with fracture Right Clavicle with Fracture 3rd to 7th ribs Right వైద్యము నిమిత్తము హెల్ప్ హాస్పిటల్ విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ది.03-06-2010వ తేదీన ట్రీట్‌మెంటు చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.41,908/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి పంపగా, డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖ Rc.No.473547(1)MA-F/2010, Dt.18-02-2011 శ్రీ టి.రవీంద్ర, వైర్‌మెన్‌కు మెడికల్ ఖర్చుల క్రింద నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.36,259/- చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్. నెం.180, హెచ్.యం.అండ్ యఫ్. డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007ల ననుసరించి సిఫార్సు చేసినారు.

డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.36,259/-లను (ముప్పది ఆరు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ టి.రవీంద్ర, వైర్‌మెన్, నగర పాలక సంస్థ గారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
**(Rc.C5-147318/2010).**

5/411- శ్రీ ఇ.పోతురాజు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 ది.13-9-2010 మరియు ది.17-02-2011న గల అర్జీ నందు తనకు Coronary Artery Disease, Acute Inferior Wall MI, Coronary Angiogram వైద్యము నిమిత్తము పూర్ణా హార్ట్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ నందు ది.02-09-2010 నుండి ది.07-09-2010 మరియు undergone surgery with C.A.D. Acute Inferior

Wall MI, Triple Vessel Disease, Mild L.V.Systolic Dysfunction, Mild MR, Mild Ar. HTN, S/p. CABG Coronary Angiogram ఇన్‌పేషెంటుగా ది.17-01-2011 నుండి ది.31-01-2011 వరకు డా.రమేష్ కార్డియాక్ మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకొనినందున సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము Rs.34,419/- + Rs.1,43,705-70 వెరశి మొత్తము రూ.1,78,124-70 రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

అందుపై అర్జీదారుడు సమర్పించిన సదరు మెడికల్ బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారికి ఆఫీసు లేఖ C5-149317/10, Dt.29-09-10 మరియు C5-107765/11, 22-02-2011 నందు పంపుట జరిగినదనియూ అందుపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు వారి యొక్క లేఖలలో L.Dis.No.6598(1)MA-B/2011, Dt.19-04-2011 మరియు L.Dis.No.8540(1)MA-F/2011, Dt.28-04-2011 (2 స్పెల్స్) నందు శ్రీ ఇ.పోతురాజు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 గారికి Rs.29,267/- + Rs.1,29,334/- వెరశి మొత్తము రూ.1,58,601/- (ఒక లక్షా యాభై ఎనిమిది వేల ఆరు వందల ఒక్క రూపాయి మాత్రమే) రికమండు చేయుచూ స్క్రూటినీ రిపోర్టు పంపియున్నారు.

కావున, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ రిపోర్టులో రికమండు చేసిన విధముగా Rs.29,267/- + Rs.1,29,334/- వెరశి మొత్తము రూ.1,58,601/- (ఒక లక్షా యాభై ఎనిమిది వేల ఆరు వందల ఒక్క రూపాయి మాత్రమే) శ్రీ ఇ. పోతురాజు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్-1 గారికి చెల్లించుటకుగాను అనుమతించవలసినదిగా కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.

**(Rc.C5-149317 / 2010).**

6/412- శ్రీ గుర్రం సుబ్బారావు, 8వ డివిజను పి.హెచ్. వర్కరు వారికి క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ విత్ బైలేట్రల్ నిమోనియా డయాబిటీస్ మెల్లిటైటిస్ టైపు-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్ నిమిత్తము లతా సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్, విజయవాడ నందు ది.09-12-2010 నుండి ది.23-12-2010 వరకు అయిన వైద్య ఖర్చులను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి లేఖ ఎల్.డిస్.నెం.7403(1)యం.ఎ.-బి/2011, తేది: 27-04-2011 నందు రూ.90,000/-లుగా నిర్ణయించినారు.

అందు పై వైద్య ఖర్చులను శ్రీ గుర్రం సుబ్బారావు, 8వ డివిజన్ పి.హెచ్. వర్కరునకు మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
**(Rc.F12-104176 / 2011).**

7/413- శ్రీ జి. దుర్గారావు, రిటైర్డు డ్రైవరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.2895/ఎం.సి./32/2010-11, తేది: 21-04-2011 నందు ఈ దిగువ తెల్పిన కమ్యుటేషన్ పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1. కమ్యూటెడ్ వ్యాల్యూ రూ.3,42,542/-లు ఒకే మొత్తముగాను,
2. కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేదీ నుండి గాని, లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేదీ నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గాని, ఏది ముందయితే అప్పటి నుండి తన పింఛను రూ.8,525/-ల నుండి రూ.3,410/-లు మినహాయింపుచేసి మిగిలిన రూ.5,115/-లు చెల్లించబడును.

కావున పై కమ్యూటెడ్ పింఛను లాభములను శ్రీ జి. దుర్గారావు, రిటైర్డు డ్రైవరు వారికి మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘము వారిని కోరుతున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి.11-154393 / 2010)

8/414- విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని SHG సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు టైలరింగ్ మరియు దుస్తుల తయారీ శిక్షణ ఇచ్చుచున్న ట్రైనింగ్ సెంటర్ల ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్లయిన శ్రీ కె.సత్యనారాయణ మరియు శ్రీమతి కొల్లి వెంకట కనకదుర్గ గార్ల గౌరవ వేతనము వరుసగా రూ.7000/- మరియు రూ.5000/-లు చెల్లించుటకు ది.1-3-2011 నుండి 30-1-2012 వరకు 11 నెలల కాలమున ఉపయోగించుటకు మరియు గౌరవ వేతనమునకు అగు ఖర్చు 7000+5000x11 = రూ.1,32,000/-లు ఎస్.జె.ఎస్.ఆర్.వై. నిధుల నుండి కేటాయించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ది.4-6-2011 నాటి స్థాయీ సంఘ సమావేశము నందు వుంచగా గౌరవ జిల్లా కలెక్టరు మరియు స్పెషల్ ఆఫీసరు వారు ప్రాజెక్టు ఆఫీసరు, యు.సి.డి. వారిని సమగ్ర నివేదిక ఇవ్వవలసినదిగా కోరుతూ ది.14-6-2011 నాటికి వాయిదా వేసినారు. ఇందు వెంట ప్రాజెక్టు ఆఫీసరు గారి నివేదిక ఇందుతో జతపరచుచూ ఇన్‌స్ట్రక్టర్ల గౌరవ వేతనము అందుబాటులో గల ఎస్.జె.ఎస్.ఆర్.వై. నిధుల నుండి కేటాయించుటకు, తిరిగి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.U4-16388/04)

9/415- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.11-06-2011తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

ఎజెండాలోని వ అంశమునకు అనుబంధము:- విజయవాడ నగరపాలక సంస్థ

ది. 11-06-2011వ తేదీతో ముగియు వారాంతమునకు జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ఆదాయ వ్యయాల స్టేట్‌మెంటు మరియు జమా ఖర్చుల వివరములు

| వివరములు | ప్రారంభ నిల్వ ది.29-05-2011 నుండి(రూ.) | ఆదాయము (రూ.) | మొత్తము (రూ.) | వ్యయము (రూ.) | అంత్య నిల్వలు ది: 11-06-2011 వరకు(రూ.) |
|---|---|---|---|---|---|
| 1) జనరల్ ఫండ్స్ | 46,02,960-00 | 1,56,69,194 | 2,02,72,154 | 1,88,03,481 | 14,68,673 |
| 2) విద్య ఫండ్స్ | 20,49,748-00 | - | 20,49,748 | - | 20,49,748 |
| 3) యల్.సి.యస్.ఫండ్స్ | 8,20,686-00 | - | 8,20,686 | - | 8,20,686 |
| 4) యం.పి.గ్రాంటు ఫండ్స్ | 5,27,935-00 | - | 5,27,935 | - | 5,27,935 |
| 5) యస్.జె.యస్.ఆర్.వై.ఫండ్స్ | 27,681-00 | - | 27,681 | - | 27,681 |
| 6) పావలా వడ్డీ | 35,01,500-00 | - | 35,01,500 | - | 35,01,500 |
| 7) బాలికా సమృద్ధి పథకము | 67,750-00 | - | 67,750 | - | 67,750 |
| 8) ఎస్క్రో ఎక్కౌంట్ | 10,806-00 | - | 10,806 | - | 10,806 |
| 9) ఎ.పి.యు.ఆర్.ఎం.ఎస్.పి., | 279-00 | - | 279 | - | 279 |
| 10) పి.ఎఫ్. అక్కౌంటు | 53,00,320-00 | - | 53,00,320 | 14,11,734 | 38,88,586 |
| 11) యు.జి.డి.అక్కౌంటు General | 1,24,383-00 | 4,45,618 | 5,70,001 | - | 5,70,001 |
| 12) 12th ఫైనాన్స్ సాలిడ్ వేస్ట్ | 68,713-00 | - | 68,713 | - | 68,713 |
| 13) WATER SUPPLY General | 4,91,913-00 | - | 4,91,913 | 2,76,527 | 2,15,386 |
| 14) WATER SUPPLY (JNNURM) 35.48 | 27,944-00 | 26,28,156 | 26,56,100 | 26,28,156 | 27,944 |
| 15) JNNURM U.G.D. | 4,80,350-00 | - | 4,80,350 | - | 4,80,350 |
| 16) JNNURM S.W. DRAINS 49.12 | 15,316-00 | - | 15,316 | - | 15,316 |
| 17) JNNURM BSUP (H) 258.74 | 96,885-00 | - | 96,885-00 | - | 96,885-00 |
| 18) JNNURM BSUP 3.70 | 28,847-00 | - | 28,847-00 | - | 28,847-00 |
| 19) JNNURM WATER SUPPLY UTILITY 72.31 | 42,389-00 | - | 42,389-00 | - | 42,389-00 |
| 20) JNNURM STP | 3,70,849-00 | - | 3,70,849-00 | - | 3,70,849-00 |
| 21) JNNURM BSUP, CIRCLE-II 59.83 | 25,552-00 | - | 25,552-00 | - | 25,552-00 |
| 22) JNNURM BSUP - CIRCLE-II & III 26.48 | 618-00 | - | 618-00 | - | 618-00 |
| 23) JNNURM BRTS 152.64 | 1,23,017-00 | - | 1,23,017-00 | - | 1,23,017-00 |
| 24) RAJEEV PALLEBATA | 27,65,814-00 | - | 27,65,814-00 | - | 27,65,814-00 |
| 25) JNNURM HOUSING, CIRCLE-I 190.88 | 5,49,138-00 | - | 5,49,138-00 | - | 5,49,138-00 |
| 26) REPAIRS TO VAMBAY COLONY 7.73 | -- | - | - | - | - |
| 27) MUNICIPAL SOLID WASTE 58.05 | -- | - | - | - | - |
| 28) RESTORATION OF ROADS 36.25 | -- | - | - | - | - |
| 29) JAKKAMPUDI LAY-OUT | 1,92,60,538-00 | - | 1,92,60,538-00 | - | 1,92,60,538-00 |
| 30) NORTHERN PART OF VJA.CITY 178.15 | -- | - | - | - | - |

## ది.29-05-2011 నుండి ది.11-06-2011తో ముగియు కాలమునకు జమా ఖర్చుల పట్టిక

| | | |
|---|---|---|
| **జమలు** :- | | రూ. |
| పన్నులు | .. | 34,88,311-00 |
| ఇతర జమలు | .. | 1,21,80,883-00 |
| మొత్తము : | | 1,56,69,194-00 |

| | | |
|---|---|---|
| **ఖర్చులు** :- | | **రూ.** |
| ఉద్యోగుల జీతములు | -- | 37,59,691-00 |
| ఆయిలు బిల్లులు | -- | 13,49,157-00 |
| హెల్త్ సెక్షన్ బిల్లులు | -- | 1,10,090-00 |
| హార్టికల్చర్ సెక్షన్ బిల్లులు | -- | 4,96,915-00 |
| ఉద్యోగుల సర్వీసు రికవరీలు | -- | 3,63,972-00 |
| వెహికల్ హైర్ ఛార్జీలు | -- | 1,77,435-00 |
| వెహికల్స్ ఇన్స్యూరెన్స్ | -- | 2,98,835-00 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | -- | 6,00,000-00 |
| ఫోను బిల్లులు | -- | 24,594-00 |
| U.C.D. Section బిల్లులు | -- | 62,863-00 |
| వాయిస్ బిల్లులు | -- | 55,802-00 |
| HTCC ఛార్జీలు | -- | 85,58,983-00 |
| పల్స్ పోలియో ఖర్చు | -- | 16,845-00 |
| ఎన్విరాన్‌మెంటల్‌డే ఖర్చు | -- | 20,000-00 |
| ఎలక్షన్ ఖర్చు | -- | 2,66,327-00 |
| ఈ సేవా ఛార్జీలు | -- | 55,285-00 |
| బ్లీచింగ్ పౌడరు కొనుగోలు | -- | 7,93,772-00 |
| ఆలం కొనుగోలు | -- | 5,03,882-00 |
| క్లోరిన్ గ్యాస్ కొనుగోలు | -- | 5,73,638-00 |
| యూనిఫారం కొనుగోలు | -- | 7,15,395-00 |
| **మొత్తము** : | -- | **1,88,03,481-00** |

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

## పుర పరిపాలనా శాఖ

శ్రీ అశోక్ మౌర్య ఏలూరి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ,
వి జ య వా డ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

తేది: 16-06-2011

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశములు - తీర్మానములు- పంపుట - గురించి.

-:-

ది.14-06-2011న జరిగిన స్థాయీ సంఘ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ
య,

నకలు:- అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.

సెక్రటరీ
ఇన్‌ఛార్జి.

,, కమీషనరు గారికి.

ది.14-06-2011న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

1/407 - ఆమోదించడమైనది.

2/408 - పూర్తి వివరములతో తదుపరి సమావేశమునందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించడమైనది మరియు 492 షాపులు 12 సం.ముల కాల పరిమితి మించి ఉన్నందున వాటిని ఆక్షన్ నిర్వహించవలసినదిగా ఆదేశించటమైనది.

3/409 - ఆమోదించడమైనది.

4/410 నుండి
7/413 వరకు } ఆమోదించడమైనది.

8/414 - 6 నెలల కాలమునకు ఆమోదించటమైనది.

9/415 - రికార్డు చేయుచూ, రాజీవ్ పల్లెబాట అక్కౌంటు రికన్సిలేషన్ చేయవలసినదిగా ఆదేశించటమైనది.

సం./- అశోక్ మౌర్య ఏలూరి,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- యస్.ఎ.యం. రిజ్వీ,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //